# ఏకాకి ఆకాశం



**జారుతున** నిక్కరును ఒక చేతితో పట్టుకుని పరుగెత్తుకొంటూ వచ్చి కచేరి దగ్గర చేరుకున్నాను. కచేరి అంటే నామాపురంలో రాజభవనం కాదు. ఏ మహానుభావుడో రెండు వందల సంవత్సరాల క్రితం నాటిన వేప చెట్టు, దాని చుట్టు గద్దె మాత్రమే. బురుజుకు, వేపచెట్టుకు మధ్య మట్టితోవ. నాకు తొమ్మిదేళ్ళు ఉంటాయి. చీమిడికారే ముక్కుతో, నల్లగా, చిందర వందర జుట్టుతో అసహ్యంగా ఉండేవాణ్ణి. మట్టిలో ఆడేవాణ్ణి. చెరువులో ఈదేవాణ్ణి.

గద్దె చుట్టు జనం కూర్చున్నారు. వాళ్ళందరికి పండుగలాగా ఉన్నది ఆ వాతావరణం. భూమిమీద వాళ్ళ మధ్యలో బషీరు, లచ్చిమి కూర్చున్నారు. వాళ్ళ వెనక రంగడు చేతులు కట్టుకొని నిలబడి ఉన్నాడు. గద్దెమీద గోపాల్‌రెడ్డి, బంగ్ల నారాయణరెడ్డి, ఉమ్మయ్యగారి రాజిరెడ్డి, కరణం మురళీధర్‌రావు ఉమ్మగారి నర్సింహారెడ్డి కూర్చున్నారు. ఉదయం ఏడు గంటలవుతున్నది. సూర్యుడు అంతకుముందే ప్రయాణాన్ని ప్రారంభించాడు. ఆహ్లాదంగా ఉన్నది. మీకు ఒక్కొక్కరివే పరిచయం చేస్తాను.

గోపాల్‌రెడ్డి నల్లగా ఉంటాడు.. స్ఫోటకం మచ్చలు, కఠినంగా మాట్లాడే అలవాటు. రాజకీయపు వాసన ఉన్నది. నలుగురికి తెలిసిన వ్యక్తి. నలభయ్యేళ్ళుంటాయి. ఆయన పక్కనే కూర్చున్నాయన బంగ్ల నారాయణరెడ్డి. ఈయన భూస్వామి. పిల్లలు లేరు. ఎవరిని ఏవిధంగా ఎంత సేపు తిట్టమన్నా తిట్టుతాడు. వూళ్ళో ఏ విషయం కావాలన్నా ఆయన నడిగితే తెలిసిపోతుంది. ఆయనను ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా ఆప్ నామాపూర్ అనవచ్చు. ఉమ్మయ్యగారి రాజిరెడ్డి మధ్యలో కూర్చున్నాయన. వాక్చాతుర్యం గల మనిషి. సమయానుకూలంగా నలుగురిని కూడగట్టుకొని ఆలోచన చేసి పగవాణ్ణి చిత్తు చేస్తాడు. విలాస పురుషుడు. నామాపురం మాలి పటేలు. ఎర్రగా ఉంటాడు. నడుమునుండి పైకి పొడుపు, క్రిందికి పొట్టి. మందు ఉన్నప్పుడు ఆడది ఉంటే సంతోషిస్తాడు. ముప్పయ్యయిదేళ్ళు. ఈయన తమ్ముడుంగారే నర్సింహారెడ్డి. చదువుకొన్నవాడు. ప్రేమించి పెద్దలను కాదని పెళ్ళి చేసుకున్నవాడు. ప్రేమను గురించి ఉపన్యాసాలు ఇవ్వగలడు. వీళ్ళందరు భూములున్నవాళ్ళే. విందు భోజనాలు ప్రతిరోజు ఆరగించేవాళ్ళే.

వీళ్ళ సమావేశానికి మూల కారణం లచ్చిమి. అది యాదవుల కులంలో పుట్టింది. ఎర్రగా, సన్నగా ఉంటుంది. కన్ను, ముక్కు తీరు బాగుంటుంది. మగవాడు రెండవసారి తప్పక దాన్ని చూస్తాడు. దాని మగడు రంగడు. నలబయి గొర్రెలు ఉన్నవి. ఉదయమే వాటి వెంబడి అడవిలోకి వెళ్ళిపోతాడు. సూర్యుడు నిద్రపోవడానికి పోయినప్పుడు గూటికి చేరుకుంటాడు. ఈడూ జోడు జంట వాళ్ళది. పెళ్ళయి అయిదేళ్ళయిందట. వాళ్ళకు పిల్లలయినా మనకు ఈ కథ ఉండేది కాదు లేక లచ్చిమి ఈ పని చేయకపోయినా ఉండేది కాదు. వారం రోజుల క్రితం సరిగ్గా మల్లారెడ్డి పేటలో మాఘమాసం జాతరనాడు బషీర్‌తో కలిసి లేచి పోయింది. ఈరోజు వాళ్ళిద్దరిని పట్టి తెచ్చి పంచాయత్ చేస్తున్నారు. బషీర్ పూర్తి పేరు బషీర్ అహ్మద్ ఛత్రీవాలా. ముసల్మాన్. వాళ్ళ నాయన లాల్ అహ్మద్ ఛత్రీవాలా. వాళ్ళు గొడుగులు రిపేర్ చేయడం, అమ్మడం చేయడంవల్ల ఆ పేరు వాళ్ళకు స్థిరపడింది ఆ చుట్టూ వూళ్ళలో. జాతరకు అది పోయినదని రంగనికి తెలుసు. ప్రొద్దుపోయి తరవాత అందరితో వస్తుంది ఇంటికి అనుకున్నాడు. వాని చిన్నాయన బిడ్డ ఎంకి నడిగితే, బషీరుగానితో కలిసి మిఠాయి కొనేటప్పుడుచూశానంది. రాత్రి పన్నెండు గంటలయినా రాకపోయే సరికి రంగనికి గాబరాపుట్టింది. ఆ రాత్రి కుక్కలు మొరగడం తప్ప వూళ్ళో ఏమీ క్రియ జరగనప్పుడు రంగడు ఉమ్మయ్యగారి రాజిరెడ్డి దొర ఇంటికి పోయాడు. ఆ రాత్రి దొరను లేపి, "లచ్చిమి జాతరకు పోయి ఇంకా రాలేదు, దొరా" అని అన్నాడు. "అది ఎన్నడు అట్లా చేయలేదు" అని కూడా అన్నాడు. "దాని తల్లిగారి ఇంటికి పోయిందేమో దొరా?" అని చేతులు పిసుక్కుంటూ నిలబడ్డాడు.

దొరసేమో నవ్వుతూ, "దానితో జాతరపోయిన



దేట

ఫోటో: ఎమ్. శివశంకరయ్య

వాళ్ళందరూ వచ్చారా? భయపడకు తెల్లారేవరకు వస్తుందిలే" అన్నాడు.

"నిన్న బషీరుతో కలిసి తిరిగేటప్పుడు జాతరలో ఎంకి చూచిందట, దొరా!"

దొరం మనస్సులో అనుకున్నాడు.—'లంజ... వానితో లేచిపోయిం'దని. భయటకేమో—"ఆ సాయిబుగానితో నీ పెళ్ళాం ఏం లేచిపోదులేరా! ఎక్కడ ఉన్నా నేను పట్టి తెప్పిస్తా కదా? నీవు బషీరుగాడు వచ్చాడేమో చూసి రాపో" అని పురమాయించాడు.

అయిదు నిమిషాలలో నిరాశతో, దుఃఖంతో రంగడు తిరిగి వచ్చి, "వాడు కూడ రాలేదు, దొరా" అని ఏడుస్తూ నిలబడ్డాడు. వాడు రాత్రంతా దొర వకిట్లో పడుకున్నాడు.

తెల్లవారినాక దొర మంకరవాళ్ళను పిలిచి

**ఎమ్. మనోహర్ రెడ్డి**

సంగతంతా జెప్పి వెదకడానికి చెప్పేడు. వారం రోజులు గడిచినా వాళ్ళ జాడ దొరకలేదు. వూరంతా గుప్పుమంది—బషీర్ లచ్చిమిని లేపుకపోయాడని. ఆ పల్లెటూరులో అదొక పెద్ద వార్త. ప్రపంచానికి క్యూబాను అమెరికా ఆక్రమించినంత వార్త.

ఈరోజు ఉదయమే వాళ్ళిద్దరిని మంకరి గోపయ్య కామారెడ్డి రైల్వే స్టేషన్‌నుండి పట్టి తెచ్చాడు. వూరంతా గుప్పుమని వాడ వాడ తరలినాక ఈ సమావేశం కచేరిమీద జరుగుతున్నది. యాదవుల పెద్దలు, లచ్చి మామ, అత్త, బషీర్ నాయన, బషీర్ అన్న ఖమ్రొద్దీన్ భూమిమీద దొరల కెదురుగా కూర్చున్నారు.

ఉమ్మయ్యగారి రాజిరెడ్డి సిగరెట్టు త్రాగుతూ బషీర్‌ను గదమాయిస్తూ, "బషీర్‌గా! ఎన్ని రోజులనుండి లచ్చిని ఎత్తుకపోవాలని చూస్తున్నావురా?" అన్నాడు.

"లేదు,సాబ్! కామారెడ్డిలో సినిమా చూడ పోయినాము." బషీర్ అన్నాడు.

"చల్! బే! సరిగ్గా చెప్పకపోతే బొక్కలు విరుగతవి." ఉమ్మయ్యగారి రాజిరెడ్డి గాండ్రించాడు.

"నామీద లచ్చిమి ఖాయిష్ పడింది, సాబ్! నేను దానిని షాది (పెళ్ళి) చేసుకుందామనుకొని బొంబాయికి తీసుకొని పోదామనుకున్నా. నా దగ్గర డబ్బులు లేకపోతే కామారెడ్డిలో ఆగిపోయాము, రైలు టికెట్ పైసలు కూడబెట్టుకొనేందుకు" అని వణుకుతూ చెప్పేడు బషీర్.

"అమ్మ యకురాలిని చూచి, మాయ మాటలు చెప్పి, దాని సంసారాన్ని చెడుపుతావురా? నీకి జుర్మానా వేస్తేనే పొగరుబోతు పనులు చేయవురా!" అన్నాడు రాజిరెడ్డి.

బషీర్ నాయన లాల్ అహ్మద్ ప్రాధేయ పడుతూ,"బచ్చేంకే ఖ్యాల్‌లో (కుర్రతనంలో) తప్పుచేసినాడు, రాజిరెడ్డి సాబ్! మమ్మల్ని మాఫ్ (క్షమించు) చేయి. మా దగ్గర అంత పైస ఎట్లా వచ్చేది" అని ఏడుస్తూ, వణుకుతూ బ్రతిమాలుకున్నాడు.

బషీర్ అన్న ఖమ్రొద్దీన్ "బషీర్‌కే ఎందుకు జుర్మానా వేయాలె? లచ్చిమీది కూడ తప్పు ఉండ

తెలుసుకో ఇది ఇన్సాఫ్ (న్యాయము ) కాదు'' అన్నాడు.

ఉమ్మయ్యగారి రాజిరెడ్డి, గోపాల్ రెడ్డిని సంబోధిస్తూ, ''నీ రాయి (ఉద్దేశం ) ఏమిటి?'' అన్నాడు.

ఆయన లచ్చివైపు చూస్తూ, ''ఏమే లచ్చి! నిన్ను వాడేమేమి చేశాడే?'' అని అడిగాడు.

అది సిగ్గుతో మొగ్గలయింది.

బంగ్ల నారాయణ్ రెడ్డి తన జానపద భాషా పటిమను ప్రదర్శిస్తూ, ''లంజ! ఏం తెల్వనట్లే నటిస్తున్నావా! ఇంకెందరిని ఎత్తుకపోతావు? రంగడు గుండాలాగ ఉండంగ ఆపొట్టి బషీర్‌గాడి మీద అంత మోజు కుదిరినాదే!'' అన్నాడు.

ఉమ్మయ్యగారి నర్సింహారెడ్డి—''ఆగవయ్యా నారాయణ్‌రెడ్డి! నీకు చాన్స్ అది ఇస్తే నీవు కామునిలాగానే వద్దంటావా? తిట్టడం తక్కువ చేసుకోవయ్యా!'' అన్నాడు.

ఇంతలోనే నేను ముక్కు చీమిడి చీదుతూ, పూర్తిగా జారిపోతున్న నిక్కరును ఒక చేతిలో పట్టుకొంటూ, తాటాకుల పీకను బలంగా పూదాను నాలుగైదుసార్లు. అందరూ నావంక చూశారు. కరణం మురళీధర్‌రావు ''ఏయ్ మల్లన్నా! మనమున ఒట్టుకుంట చేయకు'' అన్నాడు. నాకేమో మొత్తం మందిని ఉడికించాలని ఉన్నది. మళ్ళా నాల్గైదుసార్లు బలంగా పూదాను. ఆ ధ్వనికి వాళ్ళందరికి చిరాకు కలిగింది. ఆడవాళ్ళు ముసి ముసి నవ్వులు నవ్వారు. బషీరుకు, లచ్చిమికి సేవలా చేయడం ఇష్టం ఉన్నట్లున్నది. నాతో మిటల్. కొందరు ఉన్నారు. వాళ్ళు పూదారు. అక్కడి జనం మా ఆకతాయితనాన్ని సహించలేక పోయారు. వాళ్ళ రసమయ నాటకాన్ని మేము ఆపుతున్నామనే భావన కలిగింది వాళ్ళకు.

ఉమ్మయ్యగారి రాజిరెడ్డి ''ఆ క్రెటోన్ని పట్టుక రారా!'' అని హుంకరించాడు.

అప్పుడే తడువుగా కుమ్మరి నర్సిగాడు మా వెంబడే పడ్డాడు.

మేము ఆంజనేయుని గుడివైపు కాలికి బుద్ధి చెప్పాము. మాకు బషీరుమీద, లచ్చిమీద జాలి కలిగింది. మేము చదివిన కథలో బృహస్పతి ఉన్నాడు. చంద్రుడు,గురువుగారిభార్యను ప్రేమించి లేవదీసుకపోతాడు.దేవతలు తగువు తీరుస్తారు. కాని, ఇక్కడ ఈ దొరలు దేవతలు కారు. అప్పుడు చంద్రునికి గౌరవం తగ్గలేదు. తార పతివ్రత తనం పోలేదు.వాళ్ళుఅమరప్రేమికు లయ్యారు. కాని, ఇప్పుడు వీళ్ళకు శిక్ష పడుతున్నది.ఈ దొరలుఅడప దడప చిరుతిళ్ళు తినేవాళ్ళే. మాకు బషీర్‌కు, లచ్చిమికి జుర్మానా పడనీయవద్దను కున్నాము.

మళ్ళీ ఐదారు నిమిషాల తరవాత ఏమీ తెలియనట్లు నేనొక్కణ్ణే దొరల వెనకకు వెళ్ళి నిలుచున్నాను. సమయం ఉదయం తొమ్మిది గంటలు. ఇంతలోనే భీమయ్యగారి నారాయణ్ రెడ్డి అక్కడికి వచ్చాడు. ఉ. రాజిరెడ్డి ''మామా! ఈ సంగతి తెలుసా? నీకోసం సుంకరి గోపన్ని పంపాము. ఇంట్లో లేవని తెలిసింది. [illegible] రోజులనుండి కనపడుతలేవేమి?'' అని వివరాలడిగాడు.

దానికి భీ. నారాయణరెడ్డి—''ఆర్వకొండకు పోయినాను, మా పెద్దది గంగకు పెళ్ళి సంబంధం కోసందేవరుప్పులలోనుంచి పిల్లవాడున్నాడంటే. అక్కడినుండి బంగ్ల గోపాల్‌ను తీసుకొనిపోయా. ఒకవేళ వాని బిడ్డ సుభాషిణికి ఈ పిల్లవాడు ఈడంయు కుదిరితే, ఇద్దరిలో ఎవరికైనా సరేనని మాట్లాడుదామని'' అన్నాడు.

''ఏమయింది మరి?'' ఉ. రా. రెడ్డి ప్రశ్న.

''పిల్లవాడు బాగున్నాడు.పిల్లలను చూద్దామన్నారు. ఇంకో వారం రోజుల తర్వాత బుధవారం ఉదయం వస్తామన్నారు.'' భీ. నా.రెడ్డి ,జవాబు.

గోపాల్‌రెడ్డి కలుగ జేసుకొని — ''ఇక్కడ మేము కూర్చున్నది పంచాయత్ చెప్ప ఇంట్లోకి పోదామనుకున్నాను. బంగ్ల నారాయణ్ రెడ్డి లచ్చి మొగన్ని రంగన్ని తిట్టుతూ—''నీవు చేతగానోనివిరా! అది ఎన్నేండ్లనుండి బషీర్‌గానికి మరిగిందో! చూచుకుంట కూర్చున్నావు. భడవా! నిన్ను తన్నాల్రా'' అన్నాడు. ఒకేసారి పలుగురికి తోచినట్లు మాట్లాడారు. చేపల బజార్ లాగ అయింది.

కరణం మురళీధర్‌రావు—''బషీర్‌గానికి ఐదు వందలు జుర్మానా వేయాలి. మొన్న మనం రామునికి మంటపం కట్టాలనుకున్నాం కదా. వీడి జుర్మానాతో కట్టుకోవచ్చును'' అన్నాడు. అందరు గొల్లుమని నవ్వారు. మురళీధర్‌రావు ముఖం రక్తంలాగా ఎరుపెక్కింది.

ఉమ్మయ్యగారి రాజిరెడ్డి చార్మినార్ సిగరెట్టు పాకెట్టు గోపాల్‌రెడ్డి వైపు చాచాడు. గో. రెడ్డి సిగరెట్టు తీసుకొని



అలంకరణ

చిత్రం—జి. సుజాత ( సికిందరాబాద్—3 )

దానికా? లేక పెళ్ళి సంబంధాల ముచ్చట్లకా? మాకేం పనులు లేదనుకున్నారా! లచ్చి! చెప్పవే—నీవు బషీర్‌గానితో ఇష్టముండే లేచిపోయావా?'' అన్నాడు కోపంగా.

లచ్చి ఏం మాట్లాడలేదు. భీమయ్యగారి నారాయణ్‌రెడ్డి రాజిరెడ్డితో—''దానికి సిగ్గవుతున్న దయ్యా! మీ ఇంట్లోకి తీసకపోయి నివు ఒక్కనివే ఉండి సరిగ్గ అడుగు. దాని అత్త మామలు, మొగడు, మనమందర ముందుగా భయపడుతున్నది'' అన్నాడు.

నేను కూడా చాటుగా ఉమ్మయ్యగారి రాజిరెడ్డి అంటించాడు. తర్వాత పొగ వదులుతూ తొందరగా నిర్ణయిద్దామన్నాడు.

ఉ. రా. రెడ్డి ఆయన ఇంటివైపు నడిచాడు. లచ్చిమిని బలవంతం చేసి ఆయన వెంబడి పంపారు. నేను వాళ్ళెవరికి తెలియకుండా వాళ్ళింటిలో దొర బడ్డాను. లచ్చిని వాళ్ళ ఇంట్లోగల అర్ర (పడి ) లోకి తీసకపోయాడు. పరమబూతుతో దానిని దీవించాడు. ''నీకు పాయబోడు నచ్చాడే. కావాలంటే నేను లేనే? ఏమి తెలియనిదానిలాగా నటిస్తావా? నీకు వాడంటే ఎందుకే అంత ఇది!'' అన్నాడు. ''నీ ఇష్టంతోనే పోయావా!'' అని అడిగాడు.

**FREE !** **ఉచితం!!**

## ముత్యాల సరాలు

# వెర్రివారు

ఆ వూరిలో వున్న ఆ జలపాతం వినోద యాత్రికు లందరికీ ఒక గొప్ప ఆకర్షణ. ఆ గంభీరమైన దృశ్యం చూపరులకు ఒక భక్తి పూర్వకమైన భయాన్ని కలుగజేయుటయే కాకుండా, దానిని అలా కలుగ జేసిన దేవు డెంత గొప్పవాడో! అతని ముందు తా మెంత అల్పులమో అనే ఆలోచనను కలుగ జేస్తుంటుంది. ఒకనాడు కొంత మంది విదేశీ యాత్రికులు ఆ మనోహర దృశ్యాన్ని తిలకించటం తటస్థించింది. వారిలో సునంద కూడ వుంది. నిండు యౌవనంలో ఉన్న సునంద ఉల్లాసానికి, ఉత్సాహానికి మారుపేరు. లేడిలా చెంగు చెంగున ఎగురుతూ వెళ్ళిన ప్రతి స్థలంలో అపురూప వస్తువులను సేకరిస్తూ, కిలకిల మని నవ్వుతూ, తనతో వున్న వారందరినీ నవ్వించే ఆ అమ్మాయి సహవాసములో ఆ యాత్రికులు తమ అలసటను కూడ మరచి పోయారు. సుందరమైన ఆ జలపాతం వద్ద కూడ ఏదైనా వింత వస్తువు దొరుకుతుందేమోనని అటూ ఇటూ చూస్తుండగా ఆమె దృష్టిని అందమైన ఒక చిన్నారి పుష్పం ఆకర్షించింది. ఆ పుష్పాన్ని అందుకోవాలని ఆతృతలో పాకుడు పట్టిన రాయి మీద కాలు వేసి కిందకు వంగింది. మరుక్షణం రాయితో పాటు తాను కూడా పొరగలు క్రక్కే జలాశయంలో తల క్రిందులుగా పడి కనుమరుగైంది. పనికి మాలిన పుష్పం కొరకు ప్రాణాల్ని కోల్పోయింది. కొద్ది నిముషాల్లో వాడిపోయే పుష్పం కోసం ఇంత సాహసం చేసే వారిని "వెర్రివారు" అనుకొంటావు కదూ!

అయితే అనేకసార్లు మనం కూడా వెర్రివారుగానే లోకయాత్రలో ప్రవర్తిస్తుంటావు. కొద్ది గంటల ఆనందం కోసం, కొంతకాలం నిలచే పదవుల కోసం ఆశించి వాటి అన్వేషణలో, నిత్యత్వములో నిలచే సంగతులను మరచే వారంతా వెర్రివారు కాదా! దేవుడున్నా డనే విశ్వాసం లేక ప్రస్తుత కాల మొక్కటే శాశ్వతమైన దని తలచే వారంతా బుద్ధిహీనులు కారా! లోకంలో సంపాదించే ఐశ్వర్యం, పేరు, పదవులు, మానవులకు కొంతకాలం మనశ్శాంతిని, భద్రతను, కాపుదలను కలిగించ వచ్చుగాని, అనారోగ్యం, చిక్కులు, చింతలు, భయాలు ఆ ప్రశాంతిని దూది పింజల్లా ఎగరగొట్టగలవు. దేవుని చేతితో సృష్టించ బడిన మానవునికి దేవునిలో తప్ప, వేరే విధంగా శాశ్వతమైన మనశ్శాంతి, ఆనందం లభించదు. మహా జ్ఞాని సొలమన్ ఏమన్నాడంటే "యౌవనుడా, నీ యౌవన మందు సంతోషపడుము. నీ కోరిక చొప్పున నీ దృష్టి యొక్క యిష్టము చొప్పున ప్రవర్తింపుము. అయితే వీటన్నిటిని బట్టి దేవుడు నిన్ను తీర్పులోనికి తెచ్చునని జ్ఞాపక ముంచు కొనుము." "నీ బాల్యము నందే నీ సృష్టికర్తను స్మరణకు తెచ్చుకొనుము."

"దేవుని యందు భయభక్తులు కలిగి యుండి ఆయన కట్టడలను అనుసరించి నడుచుచుండవలెను. మానవ కోటికి ఇదియే విధి" అని సెలవిచ్చాడు.

**ఉచితం !!** **ఉచితం !!!**

కరుణామయుడైన యేసుక్రీస్తు జీవిత చరిత్ర, ఆయన కమనీయ బోధలు తెలిపే అందమైన పుస్తకం ఉచితంగా పొందదలచుకుంటే మీ చిరునామా ఈ రోజే తెల్పండి. పోస్టు ఖర్చులు మేమే భరించి ఉచితంగా మీకు పుస్తకం పంపుతాము.

శ్రీమతి చదలవాడ
చంద్రావతి దేవి
ఫార్ కార్నర్స్,
పోస్టు బాక్సు 35,
ఖైరతాబాద్,
హైదరాబాద్-4.
FAR CORNERS.

**GOSPEL MESSAGE INSERTED BY FAR CORNERS.**

"అవును" అన్నది లచ్చిమి.

"సిగ్గు లేదు. నేను ముందరే అనుకున్నా— ఇదంతా నీ తెలివే అని. నీకు అయిదునూర్లు జుర్మానా వేస్తా. విడుపు కాగితంకోసం ఇంకో అయిదునూర్లు కట్టాలి. పైసలన్ని ఎక్కడినుండి తెస్తవే? బషీరుగాని ఇల్లు కుదువబెట్టి కడతావా? నీమీద వానికి అంత ప్రేమ ఉన్నదా?" అన్నాడు.

"నేను బషీరుతోనే ఉంటాను" అన్నది లచ్చిమి.

ఉ. రా. రెడ్డి —"చాలాక్ (క్లెవర్‌నెస్) ఎక్కువుందే!" అని ఒక్కటి చరిచాడు వీపుమీద.

అది శోకం మొదలు పెట్టింది.

కడుపుమీద చేయి పెట్టి, "కడుపయిందా ఆ సాయబోనితో" అన్నాడు. మౌనం రాజ్యం ఏలింది ఒక్కక్షణం. మళ్ళీ చరిచాడు.

ఏడుస్తూ లచ్చి—"జంగం పరమేశ్వరయ్య మొన్న జ్వరమొచ్చిందని నేను చేయి చూపించేందు కనిపోతే, చూచి 'పెళ్ళయి ఆరునెల్లయిన తర్వాత కడుపయింది దిప్పుడా!' అని అన్నాడు, దొరా" అంది.

"ఛీ! నిన్ను నరికి కుక్కలకు వేయాలే. నీకు ఎంత జుర్మానా వేసినా పాపం లేదు. గేదెవంటి రంగన్ని మోసం చేశావే. ఎవరన్నా అడిగితే రంగనితో కడుపయిందని చెప్పు" అని గాండ్రించాడు.

"చెప్పను" అన్నది.

"జుర్మానా కడతావా?" అని అడిగాడు.

"నా దగ్గర లేవు. బషీర్‌కు తోలు అమ్మినా రావు. బాంచను—నన్నీ గండంనుంచి తప్పించు. నీకు ప్రాణం ఉన్నంతవరకు వూడిగం చేస్తా" అని ప్రతిమాలింది. కొద్దిగా ఆగి, "నేను బషీరుతోనే ఉంటా" అని అంది.

"సిగ్గు లేదు. అందరికీ మరిగిన వెధవ బుద్ధులు. నీవు రంగనితోనే ఉండాలి. ఆ సాయబోనికి తగిన శాస్తి కావాలి. నీ రంగు బయటపడుద్ది" అన్నాడు.

అయిదు నిమిషాల నిశ్శబ్దం తర్వాత లచ్చిమి మూలుగుడు వినవస్తే మెల్లగా కిటికీనుండి చూచాను. లచ్చిమిమీద ఉమ్మయ్యగారి రాజిరెడ్డి పడుకొని ఉన్నాడు. అదేమో పెనుగులాడుతున్నది. వెనక్కి మరలి చూచా, వాళ్ళింట్లో ఎవరైనా ఉన్నారేమో అని. లంకంత ఇంట్లో ఆయన దరిదాపులకు వచ్చే ధైర్యం ఎవరికి లేదు. అది వెక్కి వెక్కి ఏడుస్తున్న ధ్వని నన్ను కలచి వేచింది. ఇంతలోనే నా తాటాకుల పీకతో బలంగా వూదాను.

"ఎవడ్రా! బేవకూఫ్" అంటూ లేచాడు. అలా అనగానే ప్రాణం పైకి లేచిపోయింది. తలుపు తెరుచుకొని నేను కచేరిమీదకు పరుగెత్తాను, జారే నిక్కరును పట్టుకొని పీకను వూదుకుంటూ ఉమ్మయ్యగారి నర్సింహారెడ్డి "వీడు మళ్ళా వచ్చినాడు, పట్టుకోరా" అన్నాడు. నే నీసారి పారిపోలేదు. గోపాల్‌రెడ్డి ఇంతలోనే — "అర గంటయినా రాలేదు రాజిరెడ్డి! లచ్చి ఇంకా ఏమి చెప్పలేదా? మురళీ! నీవైనా చూచిరా" అన్నాడు.

మురళీధర్‌రావు—"అది ఎందుకు చెప్పుతుంది? బషీరుగాడు దానికి బాగా నూరి పోసినాడు. నీవి దగ్గర అయిదు వందలు జుర్మానా వేస్తే రాముని

గుడికి మంటపం అవుద్ది. అయినా నేను వరిచేను కాడికి పోవాలె. కోత పట్టిస్తున్నాను ఈరోజు. మనూరిలో ఏ పంచాయితి సులువుగా తెగదు" అని దీర్ఘాలు తీశాడు.

చాలామంది ధూమపాన ప్రియులు ఆకాశంలోకి పొగ వదులుతున్నారు. సిగరెట్లు, బీడీలు, చుట్టలు కాలుస్తున్నారు. నేను ఇంతలో చూచిన విషయాన్ని బంగ్ల నారాయణ్‌రెడ్డి చెవిలో చెప్పా.

ఆయన—"చల్! నీవెందుకు పోయావురా అక్కడికి?" అన్నాడు.

"ఉట్టిగానే." నేను.

"నిజంగానా?" ఆయన.

"నీ తోడు" నేను.

ఆయన వెంటనే ఉమ్మయ్యగారి నర్సింహా రెడ్డితో—"మీ అన్నగాడు ఏం చేస్తున్నాడో చూచి రావయ్యా!" అన్నాడు. పాపయ్యగారి ముకుందరెడ్డి—"ఇంతసేపు చేస్తున్నదేమిటి?" అన్నాడు. "పోది రామాయణం రాస్తున్నాడు" బంగ్ల నారాయణరెడి అన్నాడు. నేనేమో అందరికి వినవచ్చేలా చెపుతామనుకున్నా. కాని? భయం వేసింది. ఈ పాడు నిక్కరు చాలాసార్లు జారుతూ నను అవస్థ పెడుతున్నది.

గోపాల్‌రెడ్డి, కుమ్మరి నర్సిగానితో—"అరే! అందరు పోతున్నారని రాజిరెడ్డిని పిలుచుకు రాపో" అన్నాడు కాని ఇంతలోనే ఖమ్రొద్దీన్ (బషీర్ అన్న) "అదిగో, సాబు వస్తున్నాడు" అన్నాడు.

రాజిరెడ్డి నవ్వుతూ,సిగరెట్టు ఊదుతూ వచ్చాడు. ఆయన వెంట కొద్ది సేపటికి లచ్చి ఏడుస్తూ వచ్చి ఒక మూల కూర్చున్నది. దాని ప్రేమకు పరీక్ష పెడుతున్నది సమాజం. దాని ఇష్టము ఉన్నవానితో కాపురం చేయడం వీళ్ళకు ఇష్టం లేదు. బలహీనులకు హృదయం అనేది ఉండదనుకుంటారు అధికారం చెలాయించే వాళ్ళు.


బంగ్ల నారాయణ్‌రెడ్డి మెల్లగా గోపాల్ రెడ్డి చెవిలో ఏదో గొణిగాడు.

ఇంతలోనే రాజిరెడ్డి—"లచ్చిని బషీరు గాడే మాయ చేసి తీసుకుని పోయాడు. దానికి రంగనితో ఉండడం ఇష్టం. బషీర్‌గాన్ని తన్నినా పాపం లేదు. పెళ్ళాం మొగన్ని పాపినాడు. వానికి అయిదునూర్ల రూపాయలు జుర్మానా వేసినా తక్కువే" అని, మిగిలిన వాళ్ళను ఆలోచించమన్నాడు.

తర్జన భర్జన చేసినాక అయిదు నూర్ల జుర్మానా బషీరుకు వేశారు. గోపాల్‌రెడ్డికి, బంగ్ల నారాయణ్‌రెడ్డికి ఇష్టం లేక వాళ్ళ వాళ్ళ పనులకు ఉరిపోయారు, మిగతా వాళ్ళు ఉండమని అడిగినా లేండక.

బషీరు భోరున ఏడ్చాడు. "అంత రఖమ్ (డబ్బు) నేను ఎక్కడినుండి తేవాలి? నేను ఇల్లు కుదువ పెట్టినా ఈయరు, సాబు! నా తోలు వలిచినా నేను జుర్మానా కట్టలేను" అన్నాడు.

రాజిరెడ్డి "తన్నులా! బాగాకూస్తున్నావు. కాపురం బట్టి ఈ పని చేసి ఇంకా నీల్గుతున్నావు. వారం రోజులు మొహలత్ (గడువు) ఇస్తా. బొందుగుల గురువయ్య షాహుకారు దగ్గిర ఇల్లు కుదువపెట్టు. ఆయనవే ఇస్తాడు" అన్నాడు.




అందాల మేడ ఫోటో—డాక్టర్ ప్రేమ్‌చంద్రగోస్వామి (జైపూర్)

అక్కడనే ఉన్న బొందుగుల గురువయ్య సరే నన్నాడు. సాహుకార్లకు అంతకన్నా మంచి అవకాశం దొరుకదుకదా? బషీరు అన్న ఖమ్రొద్దీన్—"మేము జుర్మానా కట్టనే కట్ట'మన్నాడు. కాని, లాల్‌అహ్మద్, బషీర్ నాయన ఇల్లు వ్రాసి గురువయ్య దగ్గిర అయిదు వందలు తీసుకొని ఉమ్మయ్యగారి రాజిరెడ్డి చేతిలో పెట్టాడు. దొరలందరు ఆయన దగ్గరనే ఉండనీయమన్నారు ఆ డబ్బును, రామునికి మంటపం కట్టించేవరకు.

ఇంతలోనే పోషెట్టి మల్లయ్య—"ఇంతసేపు కూర్చున్నందుకు ఏంలేదా?" అని అడిగాడు. కర్ణం మురళీధర్‌రావ్—"ఏం కావలెనోయ్. దావతా?" అన్నాడు. "ఆ ఖర్చు రంగడు ఇచ్చుకుంటడు—వానికి పెళ్ళాం దొరికినందుకు" అన్నాడు పాపయ్యగారి ముకుందరెడ్డి. భీమయ్యగారి నారాయణ్‌రెడ్డి "ఎంత ఖర్చవుతుంది?" అన్నాడు. ఉమ్మయ్యగారి రాజిరెడ్డి "రెండొందలయాబయి" అన్నాడు.

రంగని హుషారు అంతా నీరు కారిపోయింది.



సింగారం చిత్రం— వానిబాబు (విశాఖపట్నం)

# తెల్ల మచ్చల వైద్యం

వైద్యంనుండి చక్కటి ఫలితాన్ని పొందండి



తెల్ల మచ్చల నుండి విముక్తి పొందిన వేలకొలది రోగుల నుండి ప్రశంసలు అందినవి. ఇటువంటి ప్రశంసలు పొందడానికి కారణం ఏమిటంటే ట్రీట్‌మెంట్ మొదలవ్వగానే మచ్చల యొక్క రంగు మారి పోవడం మొదలవుతుంది. మరియు శీఘ్రంగా చర్మం యొక్క రంగు వస్తూ ఉంటుంది. ఒక్కసారి సేవించిన తరువాత అది ఎంత బాగా పనిచేస్తుందో చూడండి. నిరాశ చెందిన వేలకొలది రోగులు ఈ చెడు జబ్బు నుండి విముక్తి పొందారు ఇంకా పొందుతూ ఉన్నారు. ప్రచారం కోసం ఒక ప్యాకెట్ మందును ఉచితంగా ఇస్తూ ఉన్నాం. మీరు అనేక విధాలుగా నిరాశ చెంది ఉంటారు ఒక్కసారి దాని చూడండి ఎక్కడెక్కడ మచ్చలున్నాయో ఎంత పెద్దవో లేదా ఎన్ని రోజుల నుండి ఉన్నాయో మొదలయిన వివరాలను వ్రాయండి.

ఈ వైద్యంకోసం మందును ఎవరైనా చేయవచ్చును విశ్వసనీయమైన ఫలితాన్ని చూచి మొదలెట్టండి. BHARAT AYURVEDASHRAM P. O. KATRI SARAI (GAYA)



నరముల బలహీనత, చర్మ, ఉబ్బసము, దగ్గు, ఎలర్జీ స్త్రీ-పురుషవంధ్యత్వము, (గర్భాశయము వృద్ధినొందక ఋతు శూల, ట్యూబ్ బ్లాక్ మొదలైన కారణములచే "డి.యన్.సి" చేసినను ఫలితము లేనివారికి) కుసుమ వ్యాధి గల స్త్రీలకునూ... పురుషులకు శక్తిహీనత ఏ కారణముచేతనైనను వీర్యకణములు లేక, తక్కువ, కదలక యున్నను "వి.డి" మొదలైన మేహములకు, బొల్లి, చర్మవ్యాధులకు, కార్శ్యము, వ్రణములు, కీళ్ళ నొప్పులు, వాపులు, నంజు, అనేక సంవత్సరముల నుండి యున్న దీర్ఘవ్యాధులకు డా॥ ఐ.అమర్‌నాథ్ A.R.A.C., గారిచే అనుభవపూర్వక, శాస్త్రీయ పద్ధతిలో ఉత్తమ చికిత్స చేయబడును.


—ఉచిత రోగ నిర్ణయపత్రములకు వ్రాయండి.

PHONE: 709

దేశీయ వైద్య చికిత్సా కేంద్రము

చీరాల-523157

చీరాల తాలూక, ప్రకాశం జిల్లా, (ఎ.పి)




కావేరి

సైకిల్ టైర్లు-ట్యూబులు మరియు రిక్షా టైర్లు

అత్యుత్తమమైనవి!

మన్నిక గలవి!!

సున్నితమైన పనితనానికి, మృదువైన స్వారీకి మరో పేరు!!!

మీ సమీపంలోవున్న డీలరు నుండి పొందండి!

సేల్స్ డిపో:

కావేరి రబ్బర్స్

11-5-3 రంగన్నవారివీధి, విజయవాడ-1.

SUVARNA


దుఃఖం ముంచుకొచ్చింది. వాడు భోరున ఏడ్చాడు. తినడానికే తిండిలేదు వాడికి. లచ్చికి కొత్త చీరలుంచి- కట్టుకోవడానికి చీరలు లేవు. దానికి భయం వేసింది. కాళ్ళ క్రిందినుండి భూమి కదిలి పోతున్నట్లున్నది.

"ఏమిరా మాట్లాడవు?" భీ. నా. రెడ్డి.

"ఆ గురువయ్యనే ఇస్తాడు నీకు. గొర్ల నమ్మినంక ఇవ్వు. నాల్గు రూపాయల వడ్డీచొప్పున కాగితం వ్రాసివ్వు. బాకి తీర్చినంక కాగితం తీసుకో" అన్నాడు రాజిరెడ్డి.

తు. చ. తప్పకుండా వాడు ఆచరించి రెండొందల ఏబయి రూపాయలు రాజిరెడ్డి చేతిలో పోశాడు. "లచ్చిని నీ ఇంట్లో ఉంటే, మళ్ళా బషీరుగాడు జాడకు లేకుండా బొంబాయికి తీసుకొని పోతాడు. నా ఇంట్లో పనిచేసుకుంటూ ఉండనీ." ఉమ్మయ్యగారి రాజిరెడ్డి ఉవాచ.

ఉమ్మయ్యగారి నర్సింహారెడి ప్రేమపిపాసి. ఆయన బయటికే అన్నాడు. "అది చేసిన పనికి లాభపడింది గురువయ్య సాహుకారు" అన్నాడు. అయినా, ఆయనకు అన్నను ఎదిరించే ధైర్యంలేదు.

భీమయ్యగారి నారాయన్ రెడ్డి "మంచిగా అయింది. బేవకూపులు మలో సారి చేయరు" అన్నాడు. విందుకోసం ఎవరెవరిని పిలవాలో పోషెట్టి మల్లయ్యకు పురమాయించారు దొరలు.

ఇదంతా అయ్యేసరికి 11 గంటలయింది ఉదయాన. అక్కడే ఉన్న రాజమల్లగౌడును పిలిచి కల్లుకు ఆర్డర్ ఇచ్చారు. రంగడు ఒకగొర్రె నిచ్చాడు. సాయంత్రం నాలుగు గంటలకు విందు మొదలయింది. దొరలందరూ సంతోషంగా ఉన్నారు.

బషీర్‌గానికి సిగ్గుగా ఉన్నది. లచ్చికి అతి బాధగా ఉన్నది. వారంరోజులు స్వర్గంలోలా తోచింది. ఇప్పుడు దానికి నరకం. దాని జీవితంలో బషీర్‌తో గడిపిన వారం రోజులు ఎడారి బిడారు ఒయాసిస్సులో మజిలీ వేసిన ఉత్సాహ జీవితం. దానికి రంగనితో ఉన్నా పరవా లేదు. ఉమ్మయ్యగారి రాజిరెడ్డి ఇంట్లో పనిచేయాలంటే ఇష్టం లేదు. బషీరును కళ్ళతో చూచైనా తృప్తిపడ లేకుండా అయింది. ఎంత ప్రేమ ఉంటే మాత్రం ఏమి? అది అబల. సమాజం దాని ప్రేమను సమాధి చేసింది. బలహీనులు బలవంతుల ఆజ్ఞలకు దాసులు. ఉమ్మయ్యగారి రాజిరెడ్డి ఇంట్లోనే పనిచేస్తూ గడిపింది. రాముడికి మంటపం కట్టలేదు. కాలగర్భంలో ఆనాటి దొరలు కలిసిపోయారు. ఉన్నవాళ్ళెవరూ ఆ డబ్బును గురించి అడిగే ధైర్యవంతులు కారు. రాజిరెడ్డి ఇంకా అధికారం చలాయిస్తూనే ఉన్నాడు. ఇరువది ఏళ్ళు గడిచినాక తిరిగి లచ్చిని గురించి వూళ్ళో అందరు ముచ్చటిస్తున్నారు.

నా కిప్పుడు ఇరువది తొమ్మిదేళ్ళు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంట్ (అహ్మదాబాద్) లో ఆర్గనైజేషనల్ బిహేవియర్‌లో ఫెల్లోషిప్ అయిపోయింది. గ్రామాలలో అధికారం ప్రజల జీవన విధానంపై దాని ప్రభావంపై థీసిస్ సబ్‌మిట్ చేశాను. ఉదహరణగా లచ్చిని ప్రేమ కథను ఉదహరించాను. ఎన్నోనాళ్ళ తర్వాత సెలవులో తిరిగి కామాపూరం వచ్చాను. బషీర్ [illegible]

# అచ్చివచ్చే అచ్చిరాని అంకెలు

**మానవుడు** తొలుత ఏర్పరుచుకున్న మూఢనమ్మకాలు శాస్త్రీయ విజ్ఞానం పెంపొంది నాగరికత ప్రబలిన నేటి కాలంలో సైతం సమసిపోలేదు. అంకెలనుబట్టి కొన్నింటిని అచ్చిరాని అంకెలుగా, కొన్నిటిని అదృష్టం తెచ్చే అంకెలుగా అందల మెక్కించారు.

13వ అంకె పూర్వకాలం నుంచి దురదృష్టకరమైనదిగా భావించబడుతూంది. ఈ సంఖ్యకున్న చెడు ప్రభావం తొలుత బైబిల్ ద్వారా బహిర్గతమైంది. ఏసుక్రీస్తును శిలువ వేసే ముందు పదముగ్గురు కలిసి భోజనం చేసినట్లు వ్రాయబడింది. అందువల్లే అప్పటి నుంచి, పదముగ్గురు కలిసి భోజనం చేయరు. ఇదేకాక 13 చెడు ప్రభావాన్ని చాటే చాలా అంశాలు ఉన్నాయి. 1964 అక్టోబర్ 13న రష్యాకు చెందిన నికితా క్రుశ్చేవ్ అధికారం నుంచి తొలగించబడ్డారు. 1970 లో రోదసీ లోకి ప్రయోగించబడిన అపోలో—13 నౌక విఫలమైంది. పైగా అది ప్రయోగించబడిన సమయం కూడా 13 గంట 13 నిమిషాలకు కావటం యాదృచ్ఛికం. 1972 ఆగస్టు 28 రాయల్ థాయ్ ఆర్మీకి చెందిన 13 మంది ఉన్నతాధికారులు సైన్యానికి చెందిన హెలికాప్టర్‌లో వెళుతూ ఘోర ప్రమాదానికి లోనై మరణించారు.

అయితే 13 అంకెను అందలమెక్కించే దేశాలు సైతం లేకపోలేదు. ప్రత్యేకించి అమెరికా 13 అంకెను సమర్థిస్తుంది. ఆ దేశపు చరిత్రలోనే 13 కి విశేష ప్రాముఖ్యం ఉన్నది. 13 రాష్ట్రాలు కలిసి ఆ దేశంలో ఒక భాగంగా రూపొందాయి. అమెరికా జాతీయ పతాకంలో సైతం 13 అడ్డగీతలు, 13 నక్షత్రాలు ఆ రాష్ట్రాలకు చిహ్నాలుగా ఉన్నాయి. ఈ మధ్య ఆ దేశంలోని మొత్తం రాష్ట్రాలు 50 కావటంతో జాతీయ పతాకంలోని నక్షత్రాలు 50 కి పెంచినా, 13 అడ్డగీతల్ని మార్చలేదు.

7 సంఖ్యకు విశేషమైన ప్రాముఖ్యం ఉంది. 7 లో 4, 3 ఉన్నాయి కనుక అది అదృష్టాన్ని తెచ్చే అంకెగా భావించబడుతూంది. ప్రపంచంలో మొత్తం ఏడు సముద్రాలు ఉన్నాయి. అవి ఆర్కిటిక్, అంటార్కిటిక్, ఉత్తర పసిఫిక్, దక్షిణ పసిఫిక్, ఉత్తర అట్లాంటిక్, దక్షిణ అట్లాంటిక్, హిందూ మహా సముద్రాలు. వారంలో ఏడు రోజులు ఉన్నాయి. హిందువులు సప్త ఋషులున్నట్లు విశ్వసిస్తారు. హిందువుల వివాహ సమయంలో వధూవరులు అగ్నికి ఏడుసార్లు ప్రదక్షిణాలు చేస్తారు.

స్కాట్‌లెండ్, కార్న్‌వెల్‌లలో ఏడు అంకెకు ఎంతో గౌరవముంది. ఏడవ సంతానంగా జన్మిస్తే, ముఖ్యంగా స్త్రీ అయితే ఆ సంతానంలో ఎన్నో శక్తులున్నట్లు భావిస్తారు.

42 సంఖ్యను జపాన్‌లో దురదృష్టకరమైనదిగా ఎంచుతారు. జపాన్ ప్రజలు ఆ అంకెను మృత్యువుతో సమానంగా భావించి భయభ్రాంతులౌతారు. "షి" అంటే జపనీస్‌లో నాలుగు అంకెకు, మరణానికి అర్థం. 42 అంకెకు షి—ని అంటారు. అంటే మరణించటం అని అర్థం వస్తుంది. అందువల్లే జపాన్ లోని హోటళ్ళు, ఆస్పత్రులలో గదులకు 24 గాని, 42 గాని అంకెను ఉంచరు. జపనీస్ గ్రాండ్ ప్రిక్స్‌లో తాక్ అనవో 42 నెంబరు గల కారును నడుపుతూ ప్రమాదానికి లోనై మరణించారు. అప్పటి నుంచి ఆ అంకెను అక్కడ నిషేధించారు. చివరికి టెలిఫోన్ నెంబర్లలో కూడా ఆ అంకెతో మొదలయ్యే, అంతమయ్యే అంకెలను ఉంచరు.

మూడంకె పట్ల కూడా అనేకమైన నమ్మకాలు ఉన్నాయి. బ్రిటన్‌లో 3 అదృష్టకరమైన అంకెగా భావిస్తారు. క్రిస్టియన్ పుడ్డింగ్‌లో మూడు పెన్నీల ముక్క కనిపించినా అది ఎంతో అదృష్టాన్ని వెంట తెస్తుందని అక్కడివారి నమ్మిక. అయితే భారతీయులకు ఈ అంకె అచ్చిరానిది. ముగ్గురు కలిసి ఎక్కడికి బయలుదేరరు. చివరికి ఒకే అగ్గిపుల్లతో ముగ్గురు సిగరెట్ సైతం వెలిగించుకోరు.

—ఆటూరి శరత్‌బాబు

---

తీర్చలేక క్యాన్సర్‌తో మరణించాడని తెలిసింది నెల రోజుల క్రితం. లచ్చిమికి అప్పటినుండి లోకమంతా చీకటి అయింది. ఆ చేదు నిజాన్ని అది భరించలేక పోయింది. అది మనువాడింది రంగనితో. మొదటి సారిగా బిడ్డను కన్నది బషీరుకు. ఆ తర్వాత ఉమ్మయ్యగారి రాజిరెడ్డికి. రంగనికి కూతురును, కొడుకును కన్నది. ఎక్కడో పుట్టింది కాని, దాని మనసు చచ్చేదాక బషీరుమీదనే ఉన్నది. దాని తనువును అర్పించలేకున్నా దానిది అమర ప్రేమ. జీవితానికి నిర్వచనము. ఆకాశంలో ఒంటరి తారక లాగ బషీరు చనిపోయిన తరవాత అది కృశించి పోయింది. మౌనంగా ఉండేది. ఇరువది ఏళ్ళు నిర్లిప్త జీవితం గడిపింది.

దేవగిరి రామచంద్రుని కోడలు దేవలదేవిని (ఆయన కొడుకు శంకరుని భార్య) పదునాల్గవ శతాబ్దంలో అల్లా ఉద్దీన్ ఖిల్జీ సేనాని మాలిక్ కాఫర్ బలవంతాన అల్లా ఉద్దీన్ జనానాలో చేర్చాడు. కాఫర్ దేవలదేవి తల్లిని చెరబట్టి ఆయన తండ్రి కర్ణను ఓడించి ఆ రాజ్యాన్ని (గుజరాత్) ఆక్రమించాడు. దేవలదేవికి కిజిర్‌ఖాన్‌తో వివాహం జరిపించారు. అమీర్ ఖుస్రో ఆమె అందాన్ని తన కవిత్వంలో పొగిడాడు. కుతుబుద్దీన్ ముబారక్ కిజిర్‌ఖాన్‌ను చంపి దేవలదేవిని తీసుకున్నాడు. తరవాత ముబారక్‌ను నసీరుద్దీన్ ఖుస్రూ చంపి దేవలదేవిని చెరబట్టాడు. ఆమె మనస్సు అంతా శంకరునిమీదనే ఉన్నది. అయినా అందరికీ పిల్లలను కన్నది. పదునాల్గవ శతాబ్దపు అభాగిని, సౌందర్యవతి విధిచే వంచించబడిన స్త్రీ దేవలదేవికి, ఇప్పుడు వంచించబడిన స్త్రీ లచ్చిమికి పోలిక ఉన్నది. అధికార దాహానికి బలి అయిన ప్రేమ పిపాసులు వాళ్ళు. జీవచ్ఛవాల్లా బతికిన వాళ్ళు. వాళ్ళు జీవితంలో ఎన్నో మజిలీలు చేశారు.

మొన్న ఉదయం లేచేలోగానే వూరంతా అనుకుంటున్నారు—లచ్చి చచ్చిపోయిందని. బషీరు బతికినన్నాళ్ళు ఏదో వూపిరి దాన్ని జీవించనిచ్చింది. ఈ ఏకాకితనాన్ని భరించలేక అది పోయింది. దాని కొడుకులు బతకడానికి నాలుగయిదేళ్ళ క్రితం వూరు విడిచిపోయారు. దాని బిడ్డ కింకా పెళ్ళికాలేదు. వాళ్ళ జీవితాలు అనంత జన సముదాయంలో బిందువులు. వాళ్ళెన్నడూ స్వతంత్రంగా జీవించ లేదు. ఉమ్మయ్యగారి రాజిరెడ్డి లాగ, అల్లా ఉద్దీన్ ఖిల్జీలాగ ఈనాడు, ఆనాడు ఉన్నారు. ఇది ఈ దేశంలోని బలహీనుల కథ. ఈ దేశంలోని గ్రామాల కథ. ఇది అబలల కథ, విధి వంచితుల కథ, ప్రేమోపహతుల కథ, వాళ్ళు ప్రేమించిన వాళ్ళతో జీవించడం అసాధ్యం కావడంవల్ల, వాళ్ళు ఎక్కడ ఉన్నా ఏకాకులే, ఈ విశ్వంలో ఏకాకి ఆకాశంలో. *